మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

జడ్చర్ల మార్కెట్ యార్డును సందర్శించిన
రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

జడ్చర్ల పత్తి మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ

వార్త కథనానికి స్పందన

జడ్చర్ల,మే 13, ప్రభాతవార్త :మక్కల కొనుగోలుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ అన్నారు. బుధవారం వార్త దినపత్రికలో " అమ్మ బోతే అడవి " అనే కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. బుధవారం జడ్చర్ల పట్టణంలో పత్తి మార్కెట్ యార్డ్ ను అదనపు కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ అధికారులు సందర్శించారు. మార్కెట్ యార్డ్‌లో మొక్క జొన్న కొనుగోలును పరిశీలించారు. కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. రైతులు,అధికారులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా మొక్క జొన్న కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన చెంద వద్దని అన్నారు. మార్కెట్ కు వచ్చిన మొక్క జొన్న కొనుగోలు చేయటం తో పాటు కొనుగోలు చేసిన మొక్క జొన్న వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి కృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారిణి బాలమణి, తహసిల్దార్ నర్సింగ రావు,తదితరులు ఉన్నారు.

ఐకెపి ఉద్యోగులపై చర్యలు

ఇద్దరు సస్పెన్షన్, ఒకరికి మెమో జారీ

గద్వాల మే13,ప్రభాతవార్త:గద్వాల మండలం తెలుగోనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణను పట్టించుకోని పలువురు ఐకెపి ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీ చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగోనుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అక్కడ నిర్వహణ లోపాలను గమనించారు. దాంతో వివోఏ అలివేలును, సిసి రంగన్నను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అలాగే ఏపీఎం దేవానందం కు మెమో జారీ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఎంతో సీరియస్ గా ఉందని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బంది పెట్టే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

త్వరలో ఆత్మకూర్‌కు మహర్దశ

రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ మే 13, ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మ కూరు మున్సిపాలిటీ పట్టణానికి త్వరలోనే మహర్దశ చే కోరుతుందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. బుధవారం రోజు మండలంలోని జూరాల గ్రామం వద్ద కృష్ణా నదిపై నిర్మిస్తున్న నూతన అదనపు వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా మంత్రి వాకిడి శ్రీహరి మాట్లాడుతూ ఆత్మకూర్ పట్టణ ప్రజల దశాబ్దాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని కృష్ణ నదిపై అదనప వంతర నిర్మాణం పూర్తయిన పక్షంలో రాయచూర్ మరియు గద్వాల్ మీదుగా ఆత్మకూర్, హైదరాబాద్కు కనెక్టివిటీ పెరుగుతుందని తద్వా రా ఆత్మకూర్ మరియు గద్వాల మున్సిపాలిటీలకు వ్యాపార పరంగా అభివృద్ధి చెందడమే కాకుండా భూముల విలువలు భారీగా పెరగను న్న నేపథ్యంలో ఆత్మకూర్ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఆయన అన్నారు. రానున్న వర్షాకాలం చివరినాటికి – మిగతా3లో..

కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 13, ప్రభాతవార్త : గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల, ఫలాలు ప్రతి ఇంటికి చేరుతుండడంతో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి పట్టణ పరిధిలోని 12వ వార్డు రాజనగరంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన – మిగతా3లో..

బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన భద్రత

- రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్
- చెక్‌పోస్టులు, సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా
- అవాంఛనీయ ఘటనలకు తావులేదు
- బక్రీద్ పండుగ శాంతిభద్రతలపై డీజీపీ దృశ్య సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు

వనపర్తి,మే13, ప్రభాతవార్త : బక్రీద్ పండుగను రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా శాంతియుతంగా, నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ అన్నారు.సామాజిక మాధ్యమా ల్లో తప్పుదు ప్రచారాలు, విద్వేషపూరిత సందేశాలపై వెంటనే స్పందించాలి. ప్రజల భద్రత, సామరస్య పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మే 27వ తేదీన జరగనున్న బక్రీద్ పండుగ – మిగతా3లో..

భూ సేకరణకు రైతులు సహకరించాలి

- బొల్లారంలో భూ బాధిత రైతులతో మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖాముఖి
- సింగోటం గోపాల్దిన్నె లింకు కెనాల్‌లో భూములు కోల్పోతున్న రైతులకు మూడింతల పరిహారం
- పట్టా ఉన్న అసైన్డ్ భూములతో పాటు పట్టా లేని రైతులకు కూడా పరిహారం
- సత్వరమే పరిహారం చెల్లించి పనులు మొదలయ్యేలా చూడాలి..
- అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం

సమావేశానికి హాజరైన నిర్వాసిత రైతులు

భూనిర్వాసిత రైతులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల మే 13, ప్రభాతవార్త : సింగోటం గోపాల్దిన్నె లింకు కెనాల్ పనులు వేగవంతం చేయాలి అంటే దానికి సంబంధించిన రైతులు భూమి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వారికి నష్టపరిహారం మూడింతల రేటు ప్రభుత్వం ఏదైతే భూమి తీసుకోవాలని ఎప్పుడైతే నోటిఫికేషన్ విడుదల చేశారో అప్పటినుంచి రైతులకు వచ్చే పరిహారం ఏదైతే ఉందో దాన్ని వడ్డీతో సహా రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఒక్క పైసా కూడా తగ్గేడం జరగదని తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక ఆప్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మండలంలోని బొల్లారం గ్రామంలో బుధవారం నాడు సింగోటం గోపాల్దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్‌లో భూములు కోల్పోతున్న రైతులు వల్ల భావపురం సంగినేనిపల్లి గ్రామాలతో సహా కలిపి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ఇరిగేషన్ సూపరింటెండెంట్ వనపర్తి జిల్లా భూ సేకరణ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఈ కెనాల్ పనులు ఏవైతే ఉండవో ఇవి పనులు జరగకుండా ఆపడం వల్ల రైతులకే ఇబ్బంది జరుగుతుందని అయితే ప్రభుత్వం ఏదైతే నోటిఫికేషన్ విడుదల చేసిందో అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం రేటు అనుగుణంగా మూడింతలు పెంచి 11 లక్షల 50 వేల రూపాయల వరకు ఎకరా చొప్పున నష్టపరిహారం అన్ని ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. అయితే నోటిఫికేషన్ విడుదలైన అప్పటి నుంచి మూడు నెలలు కావస్తుందని దానికి సంబంధించి వడ్డీ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు అయితే ఈ ప్రాజెక్టు 2018 లో పరిపాలన అనుమతులు మంజూరు చేయించడం జరిగిందని మొత్తం ఈ కెనాల్ లో నిర్మాణం కోసం భూమి 305.23 ఎకరాల భూమి అవసరం అని ఆయన తెలిపారు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి అమల్లోకి వస్తే నియోజకవర్గం లోని వీపనగండ్ల చిన్నంబాయి మండలాలలో జూరాల ప్రాజెక్టు పరిధిలో 25వేల ఎకరాలు బీమా ప్రాజెక్టు కింద 15000 ఎకరాలు మొత్తం 40,000 ఎకరాల చివరి ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు జరుగుతుందని ఆయన తెలిపారు. దాదాపుగా ఈ కెనాల్‌లో నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం నర్సాయిపల్లి గ్రామానికి చెందిన 50 ఎకరాల భూమి ఇందులో పోతుందని దీనితోపాటు వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామానికి చెందిన 73 ఎకరాలు 13 గుంటలు వల్లభాపురం గ్రామానికి చెందిన 87 ఎకరాల మూడుగుంటలు సంగినేనిపల్లి – మిగతా3లో..

పేదల మోములో.. సంతోషాన్ని చూస్తున్నాం

- ప్రజా పాలనలో సాంతింటి కల సాకారం
- వందలాదిగా ఇండ్లు ప్రారంభోత్సవాలు
- చేయడం నా అదృష్టం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

అవ్వను ఆప్యాయంగా పలకరిస్తున్న విప్ యెన్నం

హన్వాడ,మే 13 ప్రభాతవార్త : ప్రజాపాలనలో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి కుటుంబం గౌరవప్రదంగా నివసించేలా సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన అన్నారు.హన్వాడ మండలం, కొత్తపేట, చిన్నదర్పల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులు చింతగింజి శిరీష-రాజు యాదవ్ కుటుంబం, మంగూరి చెన్నమ్మ-హన్మంతు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఇళ్లను అందజేసి, కొత్త గృహాల్లో సుఖశాంతులతో జీవించాలని ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్థిరమైన నివాసం కల్పించడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల జీవనోపాధి కూడా మెరుగుపడుతుందని తెలిపారు.అలాగే పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడిఉందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. " నియోజకవర్గంలో వందలాదిగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు నాచేతుల మీదుగా చేయడం నాఅదృష్టంగా భావిస్తున్నాను" అని విప్ అన్నారు. సొంత ఇంట్లో ఉంటున్నామన్న సంతోషాన్ని పేదల ముఖాల్లో చూస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.మహేందర్ , యాదిరెడ్డి, బొట్టు వెంకట్ నాయక్, లక్ష్మణ్ నాయక్, మెండె నాగరాజు, విజయ్ నాయక్, యాదన్న యాదవ్, తిరుపతయ్య, లింగం నాయక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదు..

- నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
- రిజిస్టర్లు, ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు

కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఆదేశాలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 13,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదని, రిజిస్టర్లు, ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం, ప్యాడీ లోడ్లు వెళ్లినా ఎంట్రీలు నమోదు చేయకపోవడం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో రైతుల వివరాలు, వాహనాల సమాచారం,ధాన్యం రాకపోకల వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్ నిర్లక్ష్యంగా నిర్వహించడం తీవ్ర తప్పిదమని పేర్కొన్నారు. కేంద్రంలో ప్యాడీ క్లీనర్ లేకపోవడంపై కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్యాడీ శుభ్రపరచకుండా మిల్లులకు పంపితే రైతులకు నష్టం జరుగుతుందని, మిల్లర్లు కూడా అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. శుభ్రపరిచిన ధాన్యమే మిల్లులకు పంపించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారుల పనితీరుపై కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏఈఓలు కేవలం తేమశాతం పరిశీలించి వెళ్లిపోవడం సరికాదని, సెంటర్‌లోకి వచ్చే మరియు బయటకు వెళ్లే ధాన్యాన్ని పర్యవేక్షించడం, రిజిస్టర్లు పరిశీలించడం వారి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో వ్యవసాయ శాఖ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పర్యవేక్షణ లోపాలు కొనసాగితే – మిగతా4లో..

మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది..

- ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం
- కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి...
- రవాణా, హమాలి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి...
- నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలి..
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పట్టణంలోని నెల్లికొండ మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్కెట్ యార్డులో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు, రవాణా సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా అక్కడే పని చేస్తున్న బీహార్ నుంచి వచ్చిన కూలీలతో కలెక్టర్ మాట్లాడారు ఇంకా అవసరమైన కూలీలను రప్పించేలా చూడాలని వారిని కోరారు. రోజుకు ఎన్ని లారీల్లో లోడింగ్ అన్లోడింగ్ ప్రక్రియ జరుగుతుందని కూలీలను అడిగి తెలు సుకున్నారు రోజువారి కూలీలు అందుతున్నాయా లేదా అని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు కొనుగో లు ప్రక్రియపై వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఆయన నేరుగా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు.ముఖ్యంగా ధాన్యం అమ్మకాలసమయంలో ఆలస్యం, తూకం ప్రక్రియలో పారదర్శకత, చెల్లింపుల జాప్యం వంటి అంశాలపై రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించే విధంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో మొక్కజొన్న రైతులసమస్యల పరిష్కారానికి జిల్లాయంత్రాంగం కట్టుబడి ఉందని, జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులవద్ద నుండి ప్రభుత్వ నిబంధనలు మరియు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు – మిగతా4లో..

బొలెరో బోల్తా..

- శుభకార్యానికి వెళ్లి.. తిరిగి వస్తుండగా ప్రమాదం
- బాలుడు మృతి.. పది మందికి తీవ్ర గాయాలు
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఘటన
- క్షతగాత్రులను పరామర్శించిన విప్ యెన్నం, ఎమ్మెల్యే జిఎంఆర్

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తున్న యెన్నం

ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

మహబూబ్‌నగర్ మే 13, ప్రభాతవార్త : శుభకార్యానికి వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక బాలుడు మృతి చెందగా పదిమందికి తీవ్ర గాయాలైన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. శుభకార్యానికి వెళ్తున్న ఓ వాహనం క్రిస్టియన్‌పల్లి సమీపంలో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో సుమారు 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి వైద్యులు – మిగతా4లో..

బడి బయట పిల్లలు లేని జిల్లాగా తీర్చిదిద్దుదాం

నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక

నారాయణపేట, మే 13 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లాలో బడి ఈడు పిల్లలు ఎవరూ విద్యకు దూరం కాకుండా చూడాలని, నారాయణపేటను డ్రాప్ అవుట్ పిల్లలు లేని జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి – మిగతా4లో..

జాతీయ బాలల నిధికి దరఖాస్తు చేసుకోండి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మే 13 ప్రభాతవార్త : ఉగ్రవాద హింస, వామపక్ష తీవ్రవాదం, తిరుగుబాటు, సరిహద్దు కాల్పుల కారణంగా అనాథలు, నిరాశ్రయులైన పిల్లల సంక్షేమం కోసం జాతీయ బాలల నిధి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం ఒక ప్రకటన తెలిపారు. అనాథలుగా మారిన చిన్నారుల చదువు మధ్యలో ఆగిపోకుండ చూడటం, వారి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ చైల్డ్ ఫండ్స్ స్కీంలో "కేర్ ఆండ్ ఎడ్యుకేషన్" అనే విభాగాన్ని కొత్తగా అమలు చేస్తున్నదని కలెక్టర్ తెలియజేశారు. చిన్నారుల వయసు 25 ఏళ్ల వచ్చే వరకు ప్రభుత్వ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన పిల్లల సంరక్షకులు కలెక్టరేట్ లోని రూం నెంబర్ 36 లో మహిళ,శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భారీగా విరాళాలు

ఆత్మకూర్ మే13, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సామాజిక సేవకులు భారీ ఎత్తున విరాళాలను అందజేశారు. బుధవారం రోజు ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మించినటువంటి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని భారీగా విరాళాలను అందజేశారు.

గుడి నిర్మాణానికి విరాళాన్ని అందజేస్తున్న టీజే విశ్వేశ్వర్

పట్టణానికి చెందిన బంగారు భాస్కర్ రెండు లక్షల పదహారువేల రూపాయలను సామాజిక సేవకులు శ్రీవాణి పాఠశాల అకాడమీ అడ్వైజర్ టి. జే . విశ్వేశ్వర్ ఒక లక్ష 30 వేల రూపాయలతో పాటుగా పటానికి కిందిన పలువురు వ్యాపారవేత్తలు తదితరులు తమ వంతు సహాయ సహకారాలుగా విరాళాలను పెద్దమ్మతల్లి గుడి నిర్వహణ కమిటీ అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ నాగమణి వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు కొత్తబోయే శేఖర్, మణి వర్ధన్ రెడ్డి, రవికాంత్, బాలాజ్, బాలకృష్ణ తదితరులతో పాటుగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినికి సన్మానం

నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కవేణుగోపాల్

కొల్లాపూర్,మే13, ప్రభాతవార్త : కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోడేరు మండలం బావాయిపల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ పెంటయ్య చిట్టెమ్మల కుమార్తె అశ్విని ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ లో 1000/991 అత్యధిక మార్కులు సాధించింది. విషయం తెలుసుకున్న నక్క వేణుగోపాల్ ఫౌండేషన్ చైర్మన్ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క వేణుగోపాల్ యాదవ్ తన నివాసంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి 10,000 నగదు బహుమతిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించి ఉన్నత స్థానానికి తీసుకెళ్దాం అమ్మాయిలకు విద్యను అందించడం ద్వారా సమాజంలో సమానత్వం,ఆర్థిక స్వతంత్రతను తీసుకురావచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బావాయిపల్లి గ్రామ వార్డు మెంబర్లు బుగ్గ స్వామి, రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినినీ సన్మానించిన నక్క వేణుగోపాల్

కంబాలాపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

శ్రీరంగాపూర్,మే13 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండలంలోని కంబలపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పెబ్బేరు సింగల్ విండో సీఈఓ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ మేకల ఎల్లస్వామి, కాంగ్రెస్ మండల నాయకులు అశోక్ రెడ్డి, చటమోని బుడ్డయ్య, శటమోని స్వామి, వార్డ్ మెంబెర్లు కృష్ణ నాయక్, యల్లస్వామి, రాజ్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డాక్య నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ బక్కయ్య, గ్రామ రైతులు తిరుపతి, విష్ణు, పూలెందర్, పెద్దయ్య, మేకల రాముడు, ప్రమోద్ రెడ్డి, మేకల బక్కయ్య, ఎల్లస్వామి, ఈశ్వర్, బండి శేఖర్, మేకల గురయ్య, డబ్బా కృష్ణయ్య, లచ్చి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

నీట్ ప్రశ్నా పత్రం లీకేజీపై బిఆర్ఎస్వి నిరసన, బాధ్యులను శిక్షించాలంటూ డిమాండ్

జడ్చర్ల,మే 13, ప్రభాతవార్త: నీట్ ప్రశ్నా పత్రం లీకేజీకి మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అంటూ బిఆర్ఎస్వి నాయకులు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నేడు అంధకారంలో పడిందన్నారు. పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాలు ఇప్పుడు పేపర్ లీకేజీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సిగ్గుచేటని, లీకేజీకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ వి నాయకులు బాలు ముదిరాజ్, సోహెల్, సల్మాన్, శివ,తాహెర్, మహమూద్, సుంకసారి శివకుమార్, తబ్రేజ్, రియాన్ ఉబేద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

అంత్యక్రియలకు ఎంఎస్ఆర్ ఆర్థిక సాయం

మహబూబ్‌నగర్,మే 13, ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలంలోని మునిమోక్షం గ్రామనాయకుడు చిన్న రాములు మాతృమూర్తి కొమ్మూరి బస్సమ్మ మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మహబూబ్‌నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విప్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు డిప్యూటీమేయర్ ఎం.సురేందర్‌రెడ్డి వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.10వేలు వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వై.భగవంతయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొంగ్గు మల్లేష్,మాజీసర్పంచ్ రాములు, బాల్ రెడ్డి, ఎర్రోళ కిష్టయ్య, వై.హన్మంతు, చెన్న కేశవులు, కేశవులు భీమ్మయ్య, గ్రామ ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధన్వాడలో బీడీ కార్మికుల సమావేశం

- వేతన పెంపునకు డిమాండ్

ధన్వాడ, మే 13 ప్రభాతవార్త : ధన్వాడ మండల కేంద్రంలో అజాం బీడీ కార్ఖానా (అమృత) కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ 1000 బీడీలకు రూ.400 వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న నిత్యావసర ధరల నేపథ్యంలో వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పాత వేతన ఒప్పందం 31 మార్చి 2026తో ముగిసినప్పటికీ, యజమానులు కొత్త ఒప్పందంపై స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. ఇప్పటికే రెండు దఫాల చర్చలు జరిగినప్పటికీ కార్మికుల డిమాండ్లపై యజమాన్యం స్పందించలేదన్నారు. నాణ్యమైన ఆకు, పొగాకు సమయానికి ఇవ్వాలని, పీఎఫ్‌లో యజమాని వాటాను సక్రమంగా జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించక పోతే కార్మికులు ఐక్యంగా పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నాయకులు బిజ్వార్ బాలప్ప, జట్రం మణెమ్మ, బొబ్బిలి అనురాధ, గంధం భాగ్యమ్మ, ఈశ్వరయ్య, ఆరక విజయ, బనగల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్

ధన్వాడలో వరుస ప్రమాదాలు

- స్పీడ్ బ్రేకర్ల కోసం డిమాండ్, అధికారులకు వినతి

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు వినతి

- వెంటనే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

ధన్వాడ, మే 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా, అపోలో ఫార్మసీ వద్ద జరిగిన మరో ప్రమాదంలో డాక్టర్ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో రోడ్డు భద్రతపై ప్రజల్లో భయం నెలకొంది. ప్రత్యేకంగా బీసీ కాలనీ నుంచి పెట్రోల్ బంక్ వరకు రహదారిపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు అతివేగంగా దూసుకెళ్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదాలు తరచూ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గున్ముకుల మాజీ ఎంపిటీసీ డీ.సుధీర్ కుమార్ రావు,పట్టణ అధ్యక్షులు డీ.మల్లేష్ గౌడ్,వడ్ల శాంతి కుమార్, శివారెడ్డి, ఇర్ఫాన్,సమీర్ తదితరులు రోడ్స్ అండ్ బిల్డింగ్స్ (ఆర్ అండ్‌బి) అధికారులకు ఫిర్యాదు చేసి, వెంటనే ప్రమాద ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలోని ముఖ్య ప్రదేశాలు బస్ స్టాండ్, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా బ్రేక్ కట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా పాతపల్లి-బిజ్వార్-కొత్తపల్లి వెళ్లే రహదారిలో సొట వాగు దగ్గర ఉన్న ప్రమాదకర మలుపు వద్ద కూడా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అక్కడ కనీసం రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.ఇక గ్రామస్తులు కూడా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేసి, ధన్వాడలో ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ధన్వాడ మెయిన్ రోడ్ లో ఇక్కడ స్పీడ్ బ్రేకర్ వేయాల్సిన ప్రదేశం

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

ధన్వాడలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఒకవేళ బ్రేక్ కట్టలు ఉంటే వాహనాలు నిదానంగా వెళ్తాయి. దీంతో ప్రమాదాలు తగ్గుతాయి. ప్రస్తుతం స్కూల్ పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి ముఖ్యమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి," అని ధన్వాడ టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ తెలిపారు. **బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్**

మలుపు చాలా ప్రమాదకరం

సొట వాగు దగ్గర మలుపు చాలా ప్రమాదకరం. ముఖ్యంగా రాత్రి సమయంలో వాహనాలు వేగంగా వస్తే ఎదురుగా వస్తున్నవి కనిపించవు. చాలా సార్లు ప్రమాదాలు తప్పించుకున్నాం. వెంటనే రెండు స్పీడ్ బ్రేకర్లు వేస్తే ప్రమాదాలు తగ్గుతాయి," అని కొత్తపల్లి గ్రామానికి చెందిన గ్రామస్థుడు తెలిపారు.

నక్కరాజు కొత్తపల్లి గ్రామస్తుడు

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ మే 13, ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు చదువులోనే కాకుండా చదువుతోపాటుగా క్రీడల్లోనూ రాణించేందుకు తమ వంతు ప్రయత్నం చేయాలని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు 16 మంది తెలంగాణ ప్రభుత్వ గురుకుల మరియు నవోదయ పాఠశాలల్లో సీట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్రమంత్రి వాకిడి శ్రీహరి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తించి విద్యార్థి దశ నుండే క్రీడల్లో పాలుపంచుకోవాలని తద్వారా పుట్టిన ఊరికే కాకుండా రాష్ట్రానికి సైతం పేరు తెచ్చే విధంగా విద్యార్థిని విద్యార్థులు ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ నాగమణి రాజేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, తులసి రాజు యాదవ్, వెంకట నరసింహారావు, గాలి పంపు శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానిస్తున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

మహబూబ్‌నగర్, మే 13, ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడో రోజు బుధవారం కార్యక్రమం ఎంవి ఎస్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్మెంట్ ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నికైన కార్పొరేటర్లందరూ అదేవిధంగా మహబూబ్‌నగర్ చుట్టూ ఉన్న గ్రామాల సర్పంచులు ఐడిఓసిలో సమావేశమయ్యారు. సమావేశానికి ఎంవిఎస్ కళాశాల తరఫున ప్రిన్సిపాల్ ప్రొ॥ కె పద్మావతి, డా. సురేష్, డా. సత్యనారాయణ గౌడ్ హాజరై ఎంవీఎస్ కళాశాలలోని వసతులపై ఈ కళాశాలలో ప్రవేశపెట్టిన ఎఐడిపి జాబ్ ఓరియెంటెడ్ కోర్సుల గురించి కార్పొరేటర్లకు సర్పంచులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కళాశాలో ఉన్న వివిధ రకాల క్రీడా వసతులు, లైబ్రరీ వసతులు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సంబంధించిన వసతుల గురించి ప్రిన్సిపాల్ స్థానిక నాయకులకు వివరించి మన కళాశాలలో విద్యార్థులను అత్యధిక సంఖ్యలో చేర్పించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంవీఎస్ కళాశాలలో చదివిన శ్వేత, నవీన్,శివరాణి, మానస, శివ యూనివర్సిటీలో సీటు సంపాదించడంతో ప్రిన్సిపాల్ అధ్యాపకులు సన్మానం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంవీఎస్ కళాశాలలో హై పర్ఫామెన్స్ స్టాఫ్ మెంబెర్స్ ని సన్మానించారు. జర్నల్స్ విభాగంలో ప్రొ॥ కృష్ణమూర్తి, టెక్స్ బుక్స్ విభాగంలో డా.సాంబశివరావు, డా. వేణుగోపాల్, డా. హరి ప్రసాద్,డా. విద్యా రాణి, డా.కె.మంజుల, డా.కె.సుభాషిణి, డా. జి.రంగ సూర్యనారాయణ, డా.ఎం.మల్లికార్జున్‌ను సన్మానించారు. పేటెంట్స్ విభాగంలో డా. సత్యనారాయణ గౌడ్, డా. సాంబశివరావు, డా.సురేష్ ను సన్మానించడం జరిగింది. పబ్లికేషన్స్ విభాగంలో డా.స్వరూప, డా. స్వప్న ను సన్మానించడం జరిగింది. అదే విధంగా కళాశాల లైబ్రరీని అత్యధిక మార్కు సందర్శించినటువంటి అధ్యాపకురాలిగా ఆరిఫా జబీన్ ను ఈ సందర్భంగా సన్మానించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించిన అధికారులు

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

గోపాల్ పేట్,మే 13 ప్రభాతవార్త : ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గోపాల్ పేట రామ్ నగర్ కాలనీలో మునిగల్ల నాగమ్మ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని ప్రవీణ్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పూరిగుడిసె, రేకుల ఇల్లు, పాత మట్టి మిద్దెలు లాంటివి లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఇంటి ఇబ్బందులు తొలగించి సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్, వనపర్తి జిల్లా జనరల్ సెక్రెటరీ శివన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్, మేస్త్రి బాలయ్య,కొంకాలి మల్లేష్, రవి,అబ్దుల్లా వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లు సర్పంచులు ఉప సర్పంచ్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసిన

వారికి నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మెఘారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కూడిన బోధనను అందిస్తుంది

ఒక్కరోజు వర్క్ షాప్ అవగాహన

సదస్సులో పాల్గొన్న సర్పంచులు, కౌన్సిలర్లు

ఎంఇఓ పి ఇమాన్యుయెల్

కొల్లాపూర్,మే 13, ప్రభాతవార్త : కొల్లాపూర్ నియోజకవర్గంలోని, పెంట్లవెల్లి,పెదకొత్తపల్లి,కోడేరు మండలాల రెవెన్యూ పరిధిలో కొల్లాపూర్‌మండలంలోని ఆర్ఐడిపాఠశాలలో సర్పంచులు, కౌన్సిలర్లకు ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి పి. ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ప్రతి బలమైన సమాజానికి ప్రభుత్వ పాఠశాలలే పునాది.ఒక మంచి పాఠశాలవిద్యావంతులైన కుటుంబాలను ఆరోగ్యకరమైన సమాజాలను బాధ్యతగల పౌరులను,భవిష్యత్తు నాయకులను తయారు చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన బోధన మెరుగైన మౌలిక సదుపాయాలు,డిజిటల్ విద్య విద్యార్థుల సంక్షేమం సామాజిక భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలోనూ బలోపేతం చేయడానికి అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టింది. స్థానిక సర్పంచు, కౌన్సిలర్లు వారి ఊరి పాఠశాల వీధి పాఠశాలకు మద్దతు ఇచ్చి ప్రోత్సహించిన ఆ పాఠశాల నమోదు పెరుగుతుంది. బడి మానేసిన వారిసంఖ్య తగ్గుతుంది. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు విశ్వాసం కలిగించేలా ప్రజా అవగాహన ప్రచారంలో పాల్గొని పారిశుద్ధ్యం, తాగునీరు,పచ్చదనమును ప్రోత్సహించి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలి.వారు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ప్రోత్సహించాలి. వలస వెళ్లిన, బడి మానేసిన,పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వపాఠశాలలో చేర్పించాలి. అప్పుడు ప్రతి గ్రామంలో మండలంలో చదువుకున్న వారి సంఖ్య గణనీయమైన పెరుగుతుంది. రాష్ట్రము,దేశము అభివృద్ధిలో ముందుఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కొల్లాపూర్, పెంట్లవెల్లి,కోడేరు,పెద్దకొత్తపల్లి మండలాల సర్పంచులు, కౌన్సిలర్లు ఎంఈఓలు ఎంఆర్సి సిబ్బంది ఆర్పి బృంగి కృష్ణప్రసాద్,శ్రీకాంత్,విష్ణు, సీఆర్పీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఓ పి.ఇమాన్యుయెల్

సైనిక స్కూల్‌కి గంగాపూర్ విద్యార్థి

జడ్చర్ల,మే13 ప్రభాతవార్త: జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ఏ. రుత్విక్ సైనిక స్కూల్‌లో ఎంపిక చేశారు. కరీంనగర్ జిల్లా రుక్మంపూర్ సైనిక స్కూల్ 6వతరగతికి ఎంపికయ్యారు.విద్యార్థి తల్లిదండ్రులు జయమ్మ రామచందర్ కుమారుడు పట్టుదలతో చదివి సైనిక్ ఫలితాలలో మంచిర్యాంకురావడంతో పాఠశాలయజమాన్యం,తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు.

ఏ.రుత్విక్

ఎండలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అచ్చంపేట,మే 13 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి ఎండలు పెరగడంతో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ సైదులు తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి ఎండలు 45 డిగ్రీలు దాటుతున్నాయని వాతావరణశాఖ నుండి సమాచారం అందిందని తెలిపారు.ఎండ వేడిమినుండి ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటికి వెళ్లాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటికి వెళ్ళొద్దని సూచించారు.అదేవిధంగా ఉపాధి హామీ కూలీలు ఇతర పని చేసేవారు అందుబాటులో త్రాగు నీరు ఉంచుకోవాలని సూచించారు. బయటికి వెళ్ళినప్పుడు తలపై గుడ్డ కప్పుకోవాలని సూచనలు చేశారు.

తహసిల్దార్ సైదులు

మిథున్ రెడ్డి పెద్దమనసు..

ట్రాఫిక్ పోలీసులకు వాటర్ బాటిల్స్ అందజేత

ట్రాఫిక్ పోలీసులకు వాటర్ బాటిల్స్ అందజేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్, మే 13, ప్రభాతవార్త : కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. ఎండనక, వాననక అనునిత్యం ప్రజల భద్రతకై పాటుపడే ట్రాఫిక్ పోలీసుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం ఎండల తీవ్రత అత్యధికంగా ఉండడంతో వారికి వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. వారి వెంట నాయకులు శ్రీనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ధ్రువపత్రాల పరిశీలన

శ్రీరంగాపూర్, మే 13 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల పరిధిలోని ఎస్సీ కార్పొరేషన్ 2025, 26 సంవత్సరం గాను ఓబీఎంఎంఎస్ ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకున్న లబ్ధిదారుల ధ్రువపత్రాల పరిశీలన నేడు ఉదయం 10:30 నుండి నిర్వహించునున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీ కార్పొరేషన్ కు అప్లై చేసుకున్న లబ్ధిదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని శ్రీరంగాపూర్ ఎంపీడీవో కార్యాలయం నందు హాజరుకావాలని రవి నారాయణ తెలియజేయడం జరిగింది.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లపై అవగాహన

డిగ్రీ అడ్మిషన్ లపై అవగాహన

అచ్చంపేట, మే,13 ప్రభాతవార్త: బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పెంపుపై అవగాహన కల్పించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రవి పరంగి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ రోజు బుధవారం మండలంలోని బల్మూర్, మైలారం, అంబగిరి, అప్పాయిపల్లి గ్రామాలలో,గ్రామ సర్పంచులతో పాలకులతో కలిసి ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా డిగ్రీలో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. అనంతరం ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్, డా.వెంకటయ్య, డా. లక్ష్మగౌడ్, డా.ఈశ్వర్ లాల్, డా.శివకుమార్ వెంకటస్వామి, శంకర్, నరసింహారావు, నరసింహులు, శివమ్మ ,లలిత,చాంద్ బి ,రేణుక, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

◆ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ మే 13, ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకుంటనే సమాజంలో శాంతికి మార్గం సుగమవుతుందని మక్తల్ నియోజకవర్గం సభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరుపట్టణంలో పెద్దమ్మ తల్లివిగ్రహ ప్రతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రివాకిటి శ్రీహరి మాట్లాడుతూ పట్టణంలో 140 సంవత్సరాల చరిత్ర కలిగిన పెద్దమ్మ తల్లి ఆలయ గుడి నిర్మాణం పునప్రతిష్టం చేయడం అందులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నారని మంత్రి అన్నారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్ విశేష కృషి చేయడం పట్టణ ప్రముఖులు మరియు ప్రజలువిరివిగా విరాళాలు సేకరించి గుడి నిర్మాణం పూర్తి చేయడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిలి శ్రీహరిని పెద్దమ్మ తల్లి గుడి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ నాగమణి చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, తులసి రాజుయాదవ్, మొగిలి గంగాధర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, భరత్, కోట్ల తిరుపతయ్య, షాజిదా బేగం, తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు పీఎండిడికేవై దోహదం

గద్వాల మే 13, ప్రభాతవార్త: రైతులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఆర్థికంగా ఎదిగేందుకు పీఎండీడికేవై దోహదపడుతుందని పీఎంవో డైరెక్టర్ రేగు అన్నారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా పియంఓ డైరెక్టర్ రేగు, డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్ సీడ్ డెవలప్మెంట్ శ్రీకాంత్ బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఉండవల్లి మండలం మెన్నిపాడు గ్రామంలో పైపాడు గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలు, వడ్డేపల్లి మండలం జిల్లేడు దీన్నే గ్రామంలో అంజీర, దానిమ్మ తోటలను సందర్శించి రైతులకు వివిధ సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి అక్బర్,డివిజనల్ ఉద్యాన అధికారులు రాజశేఖర్, ఇమ్రాన, మహేష్ , టీజీ ఆయిల్ఫెడ్ ఫీల్డ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వరికొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్

భూత్పూర్,మే 13,ప్రభాతవార్త : జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రవినాయక్ బుధవారం భూత్పూర్,మూసాపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించి వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.జిల్లా మేనేజర్ రవినాయక్,డీడీ,ఏపీ ఎంలతో

కలిసి భూత్పూర్ మండలంలోని మద్దిగట్ల,మూసాపేట మండలంలోని సుంకరంపల్లి, బలీద్‌పల్లి, వర్నె తదితర గ్రామాల్లో పర్యటించి వరి రైతులను కలిసి వారి పంటను పరిశీలించారు.వడ్లను తరలించడంతో రైతులకుకల్గుతున్న సాధక,బాధకాలను అడిగి తెల్సుకున్నారు.వరికొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం నిల్వలు,రవాణా ఏర్పాట్లను వారు సమీక్షించారు.భారీగా వరిధాన్యం నిల్లులు ఉన్న చోట్ల,పీపీసీల వద్ద మూడు ట్రాక్టర్లను ఏర్పాటు వెంటనే ధాన్యం తరలించి రైతులకు ఇబ్బంధులు కల్గకుండా చూడాలని రవాణా కాంట్రాక్టర్లను ఆదేశించారు.రానున్న అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని రైతులు,స్థానిన సర్పంచులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అందుబాటులో ఉన్న వాహనాలు,ట్రాక్టర్లను వినియోగించి ధాన్యాన్ని సమీప రైస్ మిల్లులకు,ధాన్యపు నిల్వల కేంద్రాలకుతరలించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్లను ఆదేశించారు.పీపీసీ ఇంచార్జీలు,రవాణా సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని మేనేజర్ రవినాయక్ సూచించారు.

సొంతింటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

◆ కాంగ్రెస్ యువజన సీనియర్ నేత కోట్ల రవీందర్ రెడ్డి

నారాయణపేట, మే13 ప్రభాతవార్త: నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో నీలి సుజాతకు మంజూరైన ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేద ప్రజల సొంతింటి కలలను నెరవేర్చడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ యువజన సీనియర్ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సాంప్రదాయబద్ధంగా చీరసారె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తోందన్నారు. లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేస్తే మరిన్ని విడతల్లో ఇతర అర్హులకు కూడా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పల్లెకు ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు అధికారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోఎలాంటి జాప్యం లేకుండాఅధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కుమ్మరి చిన్న నారాయణ, నీలి వెంకటేష్, రాజు, శ్రీనివాస్, చెన్నకేశవులు, బల్చక్కర్ నసీర్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెళ్లికి మేఘన్న పెళ్లి కానుక..

◆ అందజేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేరు,మే 13 ప్రభాతవార్త: పెబ్బేరు మున్సిపాలిటీలో పేదింటి ఆడపిల్ల పెళ్లికి అండగా నిలబ డాలనే సామాజిక బాధ్యతతో బుధవారం పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్. తమ సొంత ఖర్చుతో పేదింటి ఆడపిల్ల పెళ్లికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేరుతో మేఘన్న పెళ్ళి కానుకతో రూ.3 వేలు, నూతన వస్త్రాలనుమున్సిపాలిటీలోని10వ వార్డులో మేకల



సరోజ,ఆంజనేయులుదంపతుల కూతురు నందిని పెళ్ళికి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సుశీల దంపతులు హాజరై పెళ్లికూతురుని ఆశీర్వదించారు. వారి ఉదారతకు, పెళ్లికూతురు నందిని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

చిన్న చింతకుంట, మే13 ప్రభాతవార్త: శ్రీకురుమూర్తి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీ కురుమూర్తి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వామివారి ప్రధానాలయంలో దేవస్థాన అధికారులు నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యేలు, నూతన పాలకవర్గ సభ్యులను శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం కొండ దిగువన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. యాదాద్రి తరహాలో శ్రీకురుమూర్తి స్వామిఆలయం ప్రాచుర్యం పొందుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన పాలవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జిఎంఆర్, రాజేష్‌రెడ్డి

ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి సహకరించాలి

- ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు
- బాల్య వివాహాల నిర్మూలనలో సర్పంచుల పాత్ర కీలకం
- మెరుగైన పనితీరు కనబరిస్తే సర్పంచులకు అవార్డులు
- విద్యా వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 13, ప్రభాతవార్త: ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు, బాల్యవివాహాలను నిర్మూలించేందుకు సర్పంచులు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో పాఠశాల విద్యా కార్యక్రమాలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందంటే సంబంధిత సర్పంచ్‌లకు తప్పకుండా తెలుస్తుందని,బాల్య వివాహాలకు సహకరించిన వారందరికీ చట్టపరంగా శిక్షలు పడతాయని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలపై పర్యవేక్షణ చేసే బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు మంజూరు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మత్తులు చేయడమే కాక మన ఊరు మన బడిలో మంజూరై పెండింగ్ లో ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వము విద్యార్థులకు ప్రత్యేక కిట్స్ ఇవ్వనున్నట్లు చెప్పారు.మెరుగైన పనితీరు కనబరిచే సర్పంచులకు ప్రతి మండలం నుంచి అయిదుగురు చొప్పున ఆగస్టు 15న అవార్డులు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రకటించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పదో తరగతి ఫలితాల్లో టాపర్స్ గా నిలిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఈవోవిజయలక్ష్మి,ఇన్చార్జి డివైఎస్ఓ రామ లింగేశ్వరగౌడ్, డిపిఓ శ్రీకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సనాతన ధర్మం పేరిట ప్రచారం..

- హిందూ అమ్మాయిల మీద అఘాయిత్యాలు
- బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి
- రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, మే 13, ప్రభాతవార్త: యావత్తు తెలంగాణ సమాజాన్ని కుదిపేసిన ఫోక్సో కేసురేవంత్‌రెడ్డి,బండి సంజయ్ చీకటి స్నేహం వల్లే బలహీనపడ్డది అని రాష్ట్ర బి.ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలసి వారి స్వగృహంలో పాత్రికేయ సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణను కుదిపేసిన ఫోక్సో కేసు మహిళాలోకాన్ని మనోవేదనకు గురి చేసింది. తెలంగాణ హోమ్ శాఖ మంత్రి రేవంత్‌రెడ్డి, పోలీస్ అధికారులు మొత్తం హోమ్‌శాఖ పరిధిలోకి వస్తాయి. కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ వారి చీకటి స్నేహం వల్లే కేసు బలహీనపడ్డది. షేక్ బషీరాబాద్ ఒకమహిళ ఫిర్యాదు చేస్తే ఆరుగంటలు పట్టింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి స్వయాన బండి సంజయ్ కుమారుడు ఫోక్సో చట్టంలో అత్యంత కఠినమైన శిక్షలు ఉంటాయి. బండి సాయి భగీరథ మేనమామపై 5,6సెక్షన్లు పెట్టమని నోటీసులు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.నేరం చేసిన వ్యక్తి తండ్రికి నోటీసులు ఇవ్వకుండా మేనమామ కు ఇవ్వడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. డిజిపి ని అడుగుతున్నా ఎన్నో సార్లు అత్యాచారం చేసిన సాయి భాగీరథకు నోటీసులు ఇవ్వడం ఏమిటి, సంజయ్ బెదిరింపులకు వేలాది మంది సమక్షంలో పాల్పడుతున్నాడు. కరీంనగర్ ఎస్పీపై బెదిరింపులకు పాల్పడిన సంజయ్ మీద సుమోటో కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు ఫామ్ హౌస్,ప్రైవేట్ బిల్డింగ్లో సాయి మైనర్ బాలికపై అత్యాచారం చేశాడని వారు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ఆరోపించారు. డి.జి.పి,సి.పి,హైదరాబాద్,సిపి కరీంనగర్‌కి విజ్ఞప్తి చేశారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉంటే చట్ట వ్యతిరేక పనులు చేయవచ్చా అని ప్రశ్నించారు.వ్యవస్థను బలహీనంగా చేయడం వల్ల సమాజం బలహీన పడుతుంది. చట్టానికి,రాజ్యాంగానికి కట్టుబడి పని చేయాలని ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. మీడియా కూడా చురుకైన పాత్ర పోషించాలి.అద్భుతమైన కాళేశ్వరం కట్టిన కె.సి.ఆర్ పై దుష్ప్రచారం చేస్తారు.ఇచ్చిన హామీలు అమలు చేయనివారికి అండగా నిలుస్తారు.మైనర్ బాలిక కుటుంబానికి ఒక సెక్షన్ మీడియా వంత పాడడం శోచనీయం.కాబట్టి నైతిక విలువలుకాపాడాల్సిన బాధ్యత అన్ని సంస్థల మీద ఉంది అని నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం బోలెమోని లక్ష్మయ్య,గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయి కుమార్, సర్పంచ్ స్వప్నభాస్కర్, కౌన్సిలర్స్ సౌజన్య దిలీప్ రెడ్డి,ఏర్వ అరుణా శ్రీనివాస్, శిరీష రమేష్‌గౌడ్, మాజీ కౌన్సిలర్స్ నందిమల్ల శారద, జ్యోతి, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, కవితా నాయక్, పవిత్ర భాను,సరస్వతి, కర్రెస్వామి, సాయి కుమార్, రాజశేఖర్, వెంకట్ సాగర్, జోహెబ్ హుస్సేన్, హరిబాబు, నీలస్వామి,హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, మంద రాము,న్యాయవాది రాజు, అనపాటి రాము,పానుగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు

- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

మదనాపురం, మే 13 ప్రభాతవార్త: పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయం అని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి కొనియాడారు. బుధవారం మండల పరిధిలోని నర్సింగపురం గ్రామంలో శారదా కురుమతి కుర్మన్న కుటుంబానికి మంజూరైన రూ.5లక్షలతో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇళ్లగృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం, ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది అని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులకు,అందరికీ ఆత్మగౌరవంతో కూడిననివాసం ఉండాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం అన్నారు. గతంలో ఇందిరా గాంధీ పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో,నేడు మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తూ సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వంతరపున రూ.5 లక్షల ఆర్థిక సాయం

నూతన వస్త్రాలు అంజేస్తున్న జిఎంఆర్

అందించబడుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు,పట్టణాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మండల కో ఆర్డినేటర్ చుక్క మహేష్, మండల నాయకులు వేమన్న, హనుమాన్‌రావు, వెంకట నారాయణ, టీసి నాగన్న, వడ్డేరాములు, కొండన్న, విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్

దేవరకద్ర,మే 13 ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ స్థాయి సమావేశం దేవరకద్ర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో హాజరై మాట్లాడుతూ బడి బాటకార్యక్రమంలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని జూన్ నెల నుండి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని తెలిపారు.కంప్యూటర్ ఆధారితవిద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవరకద్ర మండల విద్యాధికారి పిబలరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర తహసిల్దార్ హర్షద్,ఎంపీడీవో శ్రీనివాసరావు, మూసా

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్

పేట ఎంపీడీవో కృష్ణయ్య, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, ఎంఈఓలు మురళీకృష్ణ ,ప్రకాష్, నాగయ్య, ఉషారాణి, నియోజకవర్గ స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్లు, వార్డ్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది చంద్రశేఖర్ గౌడ్, రాధిక, శారద, అనురాధ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలి

మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పంప్ హౌస్‌ను పరిశీలించిన మున్సిపాలిటి చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా

కొల్లాపూర్,మే 13, ప్రభాతవార్త : కొల్లాపూర్ మున్సిపాలిటీకి మిషన్ భగీరథ సరఫరా అయ్యే పంప్ హౌస్ ను మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాష పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దిరోజుల నుంచి విద్యుత్ సరఫరా లో అంతరాయం వల్ల ఎల్లూరు దగ్గర ఉన్నటువంటి కొల్లాపూర్ మున్సిపాలిటీకి పంపిణీ అయ్యే మిషన్ భగీరథ పంప్ హౌస్ దగ్గర సమస్యలు రావడం జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోగా మంత్రి తక్షణమే స్పందించి

మిషన్ భగీరథ పంప్ హౌస్‌ను పరిశీలిస్తున్న మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్

మిషన్ భగీరథ ద్వారా పంపిణీ అయ్యే మంచీనీటి సరఫరా లో సమస్యలు తలెత్తకుండా చూడాలని మిషన్ భగీరథ సీఈ లలితకి మంత్రి తెలియపరచడం జరిగింది.మంత్రి ఆదేశాను సారం బుధవారం కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో గల ఎల్లూరు మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సిఈ లలిత, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్,గ్రిడ్ ఈఈ సుధాకర్ సింగ్ పరిశీలించడం జరిగింది.మిషన్ భగీరథ సిఈ తో కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాష మిషన్ భగీరథకు సంబంధించినటువంటి పలు అంశాలపై చర్చించడం జరిగింది. సమస్యపై దృష్టి సారించి స్పందించిన అధికారులు ఈ వేసవికాలంలో మిషన్ భగీరథ ద్వారా కొల్లాపూర్ మున్సిపాలిటీ కి నీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా పరిష్కారం చేస్తామని తెలియజేశారు.మంత్రి ఆదేశానుసారం స్పందించి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసినందుకు కొల్లాపూర్ ప్రజల తరపు నుంచి మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, వైస్ చైర్మన్ షేక్ రహీం పాష కృతజ్ఞతలు తెలియజేశారు.

భూ సేకరణకు రైతులు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి చెందిన 94ఎకరాల ఎనిమిది గంటలు భూమి కోల్పోవడం జరుగుతుందని అందరూ దీనికి సహకరించాలని ఆయన తెలిపారు. అయితే నేను ఎప్పటికీ కూడా రైతుల పక్షాన నిలబడడం జరుగుతుందని వారికి తగు విధంగా న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మార్కెట్ విలువ1.87.500 తక్కువగా ఉందంటూ రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. బేసిక్ మార్కెట్ విలువను తక్షణమేరెండింతలు పెంచి 3.75.000 ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.భూసేకన్నా చట్టం ప్రకారం మూడింతల పరిహారంతో పాటు గెజిట్లో ప్రచురించిన వాటి నుంచి వడ్డీనికూడా కలిపి ఎకరాకు మొత్తం 11 లక్షల 50వేల రూపాయల చొప్పున చెల్లించేలాచర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్డిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,తూముకుంట సర్పంచ్ రామన్ గౌడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, చిన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన భద్రత

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా శాంతిభద్రతల నిర్వహణపై రాష్ట్ర పోలీసుశాఖ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర డిజిపి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి దృశ్య సమీక్ష సమావేశంలో ఆయన భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, పోలీసు అధికారులతో కలిసి పాల్గొని జిల్లాలో బక్రీద్ సందర్భంగా చేపడుతున్న భద్రతా చర్యలు, ప్రత్యేక బందోబస్తు ప్రణాళికలు, చెక్‌పోస్టుల పర్యవేక్షణ, పోలీస్ బృందాల మోహరింపు తదితర అంశాలను డీజీపీ కి వివరించారు.ఈ సందర్భంగా డిజిపీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను పూర్తిగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక బందోబస్తు,సున్నిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ పికెటింగ్, చెక్‌పోస్టుల ఏర్పాటు, రాత్రి గస్తీ, డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి చర్యలుచేపట్టాలని డీజీపీ ఆదేశించారు. సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై కఠిన నిఘా కొనసా గించాలని ఆదేశించారు.వనపర్తి డీఎస్పీ,గిరి బాబు, డీసీఆర్బీ డీఎస్పీ,బాలాజీనాయక్,వనపర్తి జిల్లావెటర్నరీ అధికారి వెంకటయ్యగౌడ్, వనపర్తి సీఐ,సుగంధ రత్నం, కొత్తకోట సీఐ రాంబాబు,మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ఉమామహేశ్వర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామేశ్వర్‌రెడ్డి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో ఆత్మకూర్‌కు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

బ్రిటి నిర్మాణంపై పిల్లర్లను పూర్తి చేయడమే కాకుండా ఏడాది లోపుగా 123కోట్ల నిధ్రతో చేపట్టిన అదనపు వంతల నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీరునట్లుగా ఆయన తెలిపారు. పనులు ప్రారంభమైన నాటి నుండి శరవేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో కాంట్రాక్టర్లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని జూరాల గ్రామం తో పాటుగా చుట్టుపక్కల నది పరివాహక ప్రాంత గ్రామాలు కూడా అభివృద్ధి పతంలో పయనిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి వెంబడి ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ నాగమణి రాజేష్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తులసిరాజు యాదవ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగరాలని పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు, పెద్దలు, యువకులు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్కరాణి రాజు, వనపర్తి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, యువకులు,పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో మనిషి అవసరార్థం ఉపయోగపడేందుకు ఆసుపత్రులు ఎంతో అవసరమని ప్రజాసేవలో ఆసుపత్రులే మొదటి వరుసలో ఉంటాయని, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని 23 వార్డులో దంత వైద్యుడు ప్రణయ్ కుమార్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన సమర్థ సాయినాథ్ డెంటల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని వైద్య వృత్తిలో ఉండి నిరుపేదలకు సేవ చేయడం గర్వించదగిన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వైద్యులునిస్వార్థంగా వైద్యసేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణకౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి లాభాలు

పెద్దమందడి, మే 13 ప్రభాతవార్త: సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ అన్నారు బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మనగల రైతు వేదికలు రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు యూరియా వాడకంలో సలహాలు విత్తన రకాల మీద అవగాహన సహజ వ్యవసాయ ప్రాముఖ్యత గురించి అవగాహనకార్యాచరణ నిర్వహించారు.శాస్త్రవేత్త మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్లో పాటించాల్సిన పద్ధతులు గురించి వివరించారు. కృత్రిమ ఎరువులను తగ్గించి సమాజంలో వాడాలని భూసార పరీక్షలు చేయించి మేలు రకమైన విత్తనాలు ఎంపిక చేసుకునిసాగు చేయాలనిరైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఏఈఓ వంశీ రైతులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేయాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

ఖిల్లాఘనపురం మే 13, ప్రభాతవార్త: వరి ధాన్యం కొనుగోలుతో పాటు రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వేగంగా అన్లోడ్ చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోలీపూర్ గ్రామంలో ఉన్న సింధు ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఏఎస్పీ రాజేష్ మీనా తో కలిసి తనిఖీ చేశారు రెవెన్యూ శాఖ తరపున కేటాయించిన ప్రత్యేక అధికారి కొనుగోలు కేంద్రాల వ.ద్ద ఈ పది రోజులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. మిల్లు ఆవరణలో ఉన్న ధాన్యం లారీలను వేగంగా అన్లోడ్ చేయించాలని చెప్పారు గోదాంలో ధాన్యం బస్తాల అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. మిల్లు వద్ద మిల్లర్లు ధాన్యంలో తాలు పరిశీలించే విధానాన్ని స్వయంగా చూసి వారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంబడి జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సుగుణ ఎస్సై వెంకటేష్, రెవెన్యూ అధికారి తిరుపతయ్య, పౌరసరాఫరాల అధికారి పరమేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

బొలెరో బోల్తా..

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స అందిస్తున్నారు. చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామం నుంచి పాతమొ ల్గర గ్రామానికి పెళ్లి వేడుకకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా కేంద్రం సమీపంలోని క్రిస్టియన్‌పల్లి వద్ద కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ప్రధాన జాతీయ రహదారిపై ఒక్కసారి గా బొలెరో వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో బొలెరోలో సుమారు 15 మంది ప్రయాణిస్తుండగా ధమగ్నాపూర్ గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు (8) మృతి చెందాడు. ఈ ఘటనలో సుమారు పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. ప్రమాద ఘటనతో పెళ్లి కుటుంబంలో అటు ధమగ్నాపూర్ గ్రామం లోను విషాద ఛాయలు అలుముకున్నాయి.

క్షతగాత్రులను పరామర్శించిన ప్రభుత్వ విప్ యెన్నం, ఎమ్మెల్యే జిఎంఆర్ ...

శుభకార్యానికి వెళ్లి వస్తూ ప్రమాదానికి గురైః మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానాలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డితో కలిసి బాధితులను ఓదార్చి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వైద్యులతో మాట్లాడి, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల చికిత్సలు తక్షణమే అందించాలని, బాధితుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదంలోగాయపడిన వారుత్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడాచైర్మన్ లక్ష్మణ్ యాదవ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, నాయకులు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదు

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్యాబ్ ఎంట్రీలు చేయకుండా ధాన్యం తరలించడం వల్ల రైతులకు చెల్లింపుల్లో సమస్యలు వస్తాయన్నారు. ప్రతి లోడ్‌కు వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రంలో మహిళా సంఘ సభ్యులతో మాట్లాడిన కలెక్టర్ కొనుగోలు ప్రక్రియ, కేంద్ర నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని కొందరు రైతులు అధిక ధరల కోసం ప్రైవేటుగా ఇతర ప్రాంతాలకు ధాన్యం తరలిస్తున్న విషయాన్ని కూడా సమీక్షించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సమర్థంగా పనిచేస్తే రైతులు బయటకువెళ్లే పరిస్థితి ఉండదన్నారు. కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, డీఏవో వీరప్ప, తహసిల్దార్ నందిని, ఏఈఓ రోహిత్, తదితరులున్నారు.

బడి బయట పిల్లలు లేని జిల్లాగా తీర్చిదిద్దుదాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సింగారం మలుపు వద్ద ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నారాయణపేట నియోజకవర్గం, కొడంగల్ పార్ట్ సర్పంచులు, కౌన్సిలర్లకు విద్యాశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్య కోసం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి బడి ఈడు పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో డ్రాప్‌అవుట్ పిల్లల జాబితా, పాఠశాలకు వెళ్లని పిల్లల వివరాలను విద్యాశాఖ సేకరిస్తోందని తెలిపారు. వందశాతం పిల్లలను పాఠశాలకు పంపిన గ్రామ సర్పంచులను ప్రభుత్వం తరఫున సన్మానించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి వారం సర్పంచులు తమ గ్రామ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. అలా చేయడం ద్వారా భోజన నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామాల్లోని అంగన్‌వాడీలు, పాఠశాలల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పురపాలిక చైర్పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల, మద్దూరు పురచైర్‌పర్సన్ సరస్వతి, ఎంఈవోలు, సర్పంచులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారానికి

జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది..

(మొదటి పేజీ తరువాయి)

తమ పంటను మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన వెంటనే తూకం ప్రక్రియ పూర్తి చేయాలని, ఎలాంటి అనవసర ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. ధాన్యం నాణ్యత పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు అనంతరం రైతుల ఖాతాల్లో చెల్లింపులు త్వరితగతిన జమయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పండించిన వరి ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం జిల్లాలో ముందుగా గుర్తించిన గోదాములలో ధాన్యాన్ని భద్రపరచి, ప్రభుత్వ కేటాయింపుల ప్రకారం సంబంధిత మిల్లులకు సమయానుకూలంగా తరలించాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రైతులు తమ ధాన్యాన్ని విక్రయించిన అనంతరం వారికి రావాల్సిన నగదు చెల్లింపులను ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా హమాలి సమస్యలు లేదా రవాణా సమస్యలు ఏర్పడకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలి, రవాణా లోడింగ్ అన్లోడింగ్ ప్రక్రియ వంటి ఇబ్బందులకు తావులేకుండా ఒకటి బంతి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు కూడా మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అమరేందర్ మార్క్ ఫెడ్ డిఎం తమీన, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, నాగర్‌కర్నూల్ ఆర్‌డిఓ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

వెల్దండ, మే 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలో రాఘయిపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బుధవారం గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.14వేల చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ద్యాప విజితరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, డైరెక్టర్ నాగులునాయక్, అనిల్ కుమార్, జోగయ్య, కొండల్, ఆనంద్, నరేష్, నగేష్, రాజు, ప్రవీణ్, సుమన్‌నాయక్, శ్రీను, గణేష్ తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక చేయూత

వెల్దండ, మే 13 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దుబ్బల బాలయ్య కూతురు వివాహానికి సింగిల్ విండో డైరెక్టర్ నాగులునాయక్ తనవంతుగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పెండ్లి కూతురు తల్లిదండ్రులకు అందించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, కొండల యాదవ్, మాధవరెడ్డి, రామదాసు, బాబురావు, యాదగిరి, బాలరాజు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి రెండు వీల్ చైర్స్ అందజేత

కల్వకుర్తి, మే 13 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హ్యూమానిటీ సొసైటీ కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో రోగులకు ఉపయోగపడే వీల్ చైర్స్ 2 బహుకరించారు. ఆసుపత్రికి వచ్చే నడవలేని వారికి ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వీల్‌చైర్స్ బహుకరించిన వారికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం వైద్యులు యశోద బాయ్ వైద్యులు సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

- ◆ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ◆ ఉన్నత విద్యాసంస్థలను కలిగిన వనపర్తికి విద్యాపర్తి అని పేరు ఉంది: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

మాట్లాడుతున్న ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 13, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా, విద్యార్థులకు మంచి విద్యను అందించి, తద్వారా గొప్ప సమాజాన్ని నిర్మించగలమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో సర్పంచులు, కౌన్సిలర్లకు రాష్ట్ర విద్యా రంగ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికిఅత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధ్యా యుల నియామకాలు, విద్యార్థుల హాజరు పెంపు, ఫలితాల మెరుగుదల దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు కూడాప్రత్యేక శ్రద్ధ విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సహకారం అందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 20వేల ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 43 వేలకు పైగా పాఠశాలలు ఉంటే వాటిల్లో 74 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్యను కోటికి పెంచేలా కృషి చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం పాఠశాల, కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా అమల్లోకి తేనె ఉందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే నైపుణ్యం కలిగిన ఉపాధ్యా యులు సకల సౌకర్యాలు ఉంటాయని, కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో గ్యాస్ కనెక్షన్లను కూడా ఇప్పించిందని గుర్తు చేశారు. ఈ ఏడాది పదో తరగతిలో 97 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వచ్చే విద్యా సంవత్సరం 100కు 100 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యా వైద్యంపై ప్రధానంగాదృష్టి సారించి, వాటి అభివృద్ధి దిశగా ప్రభుత్వాన్నిముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. విద్యాశాఖ పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకుమెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లను ఏర్పాటు చేసి మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలుతీసుకున్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత 32,000 మంది ఉపాధ్యా యుల బదిలీలు చేయడమే కాకుండా పదోన్న తులు ఉపాధ్యాయ నియామ కాలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, మంచి మౌలిక సదుపాయాలు ఉంటాయి. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇచ్చి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటువిద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు పెంచడం వంటి చరిత్ర నిర్ణయాలు తీసుకుం దని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని, విద్యలో జిల్లాను ప్రథమ స్థానాల్లో నిలబెట్టడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో ఉన్నత విద్యాసంస్థలను కలిగిన వనపర్తికి విద్యాపర్తి అని కూడా పేరు ఉందని, ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో 97% మంది ఉత్తీర్ణులై మంచి ఫలితాలను సాధించారని వచ్చే ఏడాది వందకు వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఆదిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాలభవన్ విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా భవిత కేంద్రం ఆధ్వర్యంలో హర్ష దీక్షిత్ అనే దివ్యాంగుడైన చిన్నారికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీల్ చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యానాయక్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీనివాస్‌గౌడ్, కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారిఅబ్దుల్ ఘని, డిఎల్‌పిఓ రఘునాథ్, సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతరప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగుడైన చిన్నారికి వీల్ చైర్‌ను అందజేస్తున్న చిన్నారెడ్డి, కలెక్టర్

క్రైమ్ ఫ్రీ నగరంగా మహబూబ్‌నగర్‌ను మారుద్దాం

- సీసీ కెమెరాలతో భద్రత పెంపు
- యాక్సిడెంట్ ఫ్రీగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ నిర్మాణం
- ప్రజల సహకారంతోనే సాధ్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

సీసీ కెమెరాల ప్రాజెక్టును ప్రారంభిస్తున్న విప్ యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13, ప్రభాతవార్త: క్రైమ్ అండ్ యాక్సిడెంట్ ఫ్రీగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ను మారుద్దామని, అది ప్రజల సహకారంతోనే సాధ్యం అని విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కమ్యూనిటీ సీసీకెమెరా ప్రాజెక్ట్"లో భాగంగా మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మరియు మహబూబ్‌నగర్ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణాన్ని క్రైమ్ ఫ్రీ, సురక్షిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి వీధి, ప్రధాన కూడలి వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని తెలిపారు. ఇప్పటికే వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో పట్టణ వ్యాప్తంగా మరో 300 నుండి 400 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పోలీసుశాఖ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోనివ్యాపారవేత్తలు, దాతలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన దాతలను ఆదర్శంగా తీసుకొని మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో, ట్రాఫిక్ పర్యవేక్షణలో నేరస్తులను త్వరితగతిన గుర్తించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా పట్టణాన్ని ప్రశాంతమైన, భద్రమైన మరియు క్రైమ్ ఫ్రీ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. అలాగే ఇటీవల వారం రోజుల వ్యవధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు పది మంది వరకు మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. ప్రజల సహకారం లేకుండా ప్రమాదాలు నేరాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని క్రైమ్ ఫ్రీ, యాక్సిడెంట్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ ఆర్‌అండ్‌బి శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ పరిధిలో ప్రమాదాలకు కారణమవుతున్న డివైడర్ కట్స్, ప్రమాదకర మలుపులు, అవసరమైన ప్రాంతాల్లోస్పీడ్ బ్రేకర్లఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. వారం రోజుల వ్యవధిలో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదని, అందరూ బాధ్యతతో వ్యవహరించి మహబూబ్‌నగర్ పట్టణాన్ని ప్రశాంత నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, డిఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ సీఐ ఇజాజ్ ఉద్దీన్, టూ టౌన్ ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి

ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల భాగస్వామ్యం కీలకం

- ◆ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ◆ ఎమ్మెల్సీ కూచ్చుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

జ్యోతిప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ సర్పంచులు, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ సభ్యులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని డీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యచరణ ప్రణాళికలో, విద్యా వారోత్సవాల్లో భాగంగా, విద్యాభివృద్ధిపై అవగాహన సదస్సులో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, విద్యార్థు లకు నాణ్యమైన బోధన అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు చొరవ చూపినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రతి సర్పంచ్, వార్డు సభ్యుడు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను తరచూ సందర్శించి విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను పర్యవేక్షి ంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యాభివృద్ధి ద్వారా మాత్రమే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల పెంపుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల ఆకర్షణలో పడి ఆర్థికంగా దెబ్బ తినడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తులను నాశనం చేసుకుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యాఅందుతుందని అందుకు అనుగుణంగా సర్పంచులు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించే ందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంపెంచేలాఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యా రంగంలో ప్రభుత్వంఅమలు చేస్తున్న పథకాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితనోట్ పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయడంతోపాటు, విద్యార్థుల అభ్యున్నతికి చేపడుతున్న చర్యలు, 10వ తరగతిలో సాధించిన ఫలితాలపై వివరించారు. విద్యార్థుల నమోదు పెంపు, మధ్యాహ్న భోజనపథకం అమలు, డిజిటల్ తరగతులు, పాఠశాలల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో పాల్గొన్న సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు తమ గ్రామాలు, వార్డుల పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, నాగర్‌కర్నూల్ మండల విద్యాధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, వెంకటేశ్వర్ల శెట్టి, నియోజకవర్గ పరిధిలోని మండలాల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్‌కు సన్మానం

కల్వకుర్తి, మే 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఎన్నికైన కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు సూదిని రాంరెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం ఆయన తన కార్యాలయంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో సూదిని పద్మారెడ్డి, మనోహర్ రెడ్డి, తాండ్ర సాయిరెడ్డి, మండల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేద ప్రజల సొంతింటి కళ నేరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కల్వకుర్తి, మే 13 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటీలోని 7వ అంబేద్కర్ నగర్ కాలనీలో దున్న జంగయ్య నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్ బుధవారం గృహ ప్రవేశ కార్యక్రమానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అది కేవలం ఇందిరమ్మ రాజ్యాంలోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల రాములు, మాజీ వైఎస్ ఎంపీపీ బొమ్మ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, యువ నాయకులు పులిజ్వాల చంద్రకాంత్, దున్న సురేష్, నవీన్, తదితరులు ఉన్నారు.

నీట్ పేపర్ లీకేజ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

అమరచింత మే 13, ప్రభాతవార్త; దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, కుతుబ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింతలో ఆయన మాట్లాడుతూ, రాజస్థాన్ రాష్ట్రంలో ప్రింటింగ్ ప్రెస్ నుండి పేపర్ లీకేజ్ కావడం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరినని ఆయన అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ వల్ల లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఏ విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని ఆయన విమర్శించారు. పేద మధ్య తరగతి విద్యార్థులు కష్టపడి పరీక్షలు రాస్తుంటే రాజకీయ బలముతో పేపర్ లీకేజీలు చేసి ధనవంతుల పిల్లలు వందకు వంద మార్కులు సాధించి పేద విద్యార్థుల ను చదువులకు దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు విద్యార్థులు మళ్లీ నీట్ కోచింగ్ సెంటర్లకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టలేక తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీట్ విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆయనడిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్, విజయ్, చేతన్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

రిజెక్ట్ అయిన క్లయిమ్‌ల నకలు కాపీలు సమర్పించాలి

గద్వాల మే 13, ప్రభాతవార్త: కార్మిక శాఖలో 2024 సంవత్సరానికి ముందు నమోదు చేసుకున్న క్లైంట్లు పెళ్లి కానుక, ప్రసూతి సహాయం, సహజ మరణం, ప్రమాద మరణం క్లెయిమ్‌లకు అప్లై చేసి, 2024 జూలై నెలలో సాంకేతిక సమస్యల కారణంగా రిజెక్ట్ అయిన క్లెయిమ్‌లు కలిగి ఉంటే, అట్టి క్లెయిమ్‌లకుసంబంధించిన నకలు కాపీలు, అవసరమైన పత్రాలను పునఃరుద్ధరణ నిమిత్తంఈ నెల 18వ తేదీలోపు సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో సమర్పించాలని అనంతరం కార్మిక శాఖ అధికారి వేణుగోపాల్ ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ తర్వాత సమర్పించే ఫైళ్లు స్వీకరించబడవని కార్మిక శాఖ అధికారి తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్స్ అందజేత

రాజాపూర్, మే 13 ప్రభాతవార్త: రాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏఎంసీ వైస్ చైర్మన్ జవాజి శేఖర్ గౌడ్ ప్రభుత్వం తరఫున మొబైల్స్ అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలు సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి శేఖర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపినాథ్ నాయక్, దాచని వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలే..

■ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, మే 13 ప్రభాతవార్త: పదేళ్ల కెసిఆర్ పాలనలో పేదలకు ఒక్క ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదు. మా ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకద్ర మండల పరిధిలోని వెంకటయ్యపల్లి, గద్దెగూడెం, అడవి అజిలాపూర్, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రూపాయల రుణమాఫీ, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తోపాటు రేషన్‌కార్డులు ఇచ్చామన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇచ్చామన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలియజేసారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇండ్లు మంజూరు చేశామని, అందులో సుమారు 2300 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగతావి బేస్మెంట్ దశలో ఉన్నాయని అన్నారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్రమండల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, రాజు గౌడ్, మచ్చందర్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే